JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 305 24 బుధవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5



# విద్యాదాతపై రాజకీయ కుట్ర

**ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్నది ఎవరు..?**

**వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులకు రాయితీలు ఇవ్వడం, ప్రతిభావంతులను ప్రోత్సహించడం, అవసరమైన చోట మానవతా దృక్పథంతో వ్యవహరించడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.**

**ఒక సాధారణ లెక్చరర్ ప్రారంభమైన ప్రస్థానం నేడు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది తీర్చిదిద్దిన విద్యా ఉద్యమంగా మారింది. కష్టాలను మెట్లుగా మార్చుకుంటూ, స్వయంకృషితో విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన వి. నరేందర్ రెడ్డిపై ఇటీవల కాలంలో జరుగుతున్న విమర్శలు, ఆరోపణల వెనుక రాజకీయ కోణం ఉందనే చర్చ రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో జోరుగా సాగుతోంది**

ఒకప్పుడు రాష్ట్ర విద్యారంగంలో కొన్ని పెద్ద సంస్థలు ఆధిపత్యం చెలాయిస్తున్న కాలంలో వాటీని ఎదుర్కొని నిలబడటం అంత సులభం కాదు. ఆ పోటీని తట్టుకుని, విద్యా ప్రమాణాల్లో రాజీపడకుండా, నాణ్యమైన అధ్యాపక బృందాన్ని ఏర్పాటు చేసి, ఆధునిక సదుపా యాలను కల్పిస్తూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలును తెలంగాణలో లో అగ్రగామి అగ్రగామి విద్యాసంస్థల సరసన నిలబెట్టడంలో సరేందర్ రెడ్డి చేసిన కృషి విశేషమని విద్యావర్గాలు పేర్కొంటున్నాయి.

### కుట్రలను జయించి నిలిచిన విద్యాసంస్థ

ఆల్ఫోర్స్ ప్రస్థానం విజయాల కథ మాత్రమే కాదు. సవాళ్లను జయించిన చరిత్ర కూడా. విద్యారంగంలో ఎదుగుతున్న ప్రతి సంస్థను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతుంటాయి. అయితే ఆల్ఫోర్స్ విషయంలో అవి మరింత తీవ్రంగా ఎదురయ్యాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. వివిధ రకాల ప్రచారాలు, పరువు నష్టం కలిగించే ప్రయత్నాలు, వ్యాపార పోటీలు, రాజకీయ ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వాటన్నింటినీ ఎదుర్కొంటూ సంస్థను ముందుకు నడిపించడం నరేందర్ రెడ్డి నాయకత్వానికి నిదర్శనంగా చెబుతున్నారు.

### సూడా నామినేటెడ్ పదవి చుట్టూ రాజకీయ వేడి..!

**ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఒక కీలక నామినేటెడ్ సూడా పదవికి నరేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉందనే సంకేతాలు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వినిపిస్తు న్నాయి. విద్యారంగంలో అయనకున్న గుర్తింపు, గ్రాడ్యుయేట్ వర్గాల్లో ప్రభావం, సార్టీ కోసం చేస్తున్న కృషి, సామాజిక సేవా కార్యక్ర మాలను దృష్టిలో ఉంచుకొని అధిష్టానం ఆయన సేవలను వినియోగించుకోవాలనే ఆలోచనలో ఉందనే ప్రచారం జరుగుతోంది. అందుకుగాను సూడా చైర్మెన్ పదవిని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరెందర్ రెడ్డి కి ఇవ్వలని కాంగ్రెస్ పెద్దలు అలోచన ఉన్నట్లు సమచారం**

### విద్య నుంచి రాజకీయాల వైపు.. అదే అసలు కారణమా..?

గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన తరువాత నరేందర్‌రెడ్డి పేరు రాజకీయ వర్గాల్లో మరింత చర్చనీయాంశమైంది. ఎన్నికల్లో విజయం సాధించకపోయినా ఆయనకు లభించిన ప్రజా మద్దతు, యువతలో ఉన్న ఆదరణ, విద్యార్థి వర్గాల్లో ఉన్న ప్రభావం రాజకీయంగా కూడా ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలబెట్టాయి. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం కూడా ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం,



సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం, ప్రజల మధ్య మరింత చేరువ కావడం కొందరు ప్రత్యర్థుల్లో అసహనాన్ని పెంచిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

అదే పదవిపై ఆశలు పెటుకున్న మరో రాజకీయ నాయకుడు కూడా ఉన్నాడని, ఆ అపకాశాలు సరేందర్ రెడ్డి వైపు మొగ్గ చూపు తున్నాయనే సంకేతాల నేపథ్యంలోనే కొందరు అసహనానికి గురవుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. విద్యాసంస్థలకు సంబంధించిన చిన్నచిన్న అంశాలను పేద్ద వివాదా



లుగా మార్చి, ప్రతిరోజూ ఏదో ఒక ఆరోపణను ముందుకు తెచ్చి ఆయన ప్రతిష్టను దెబ్బ తీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అనుచరులు ఆరోపిస్తున్నారు. నామినేటెడ్ పదవి దక్కకుండా అడ్డుకోవాలనే లక్ష్యంతోనే కొందరు రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపార పోటీదారులు, మధ్యవర్తులు కలిసి ప్రతికూల వాతావరణం సృష్టిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

### విద్యాదాతపై రాజకీయ రాళ్లు..!

ఆల్ఫోర్స్ వి.నరేందర్ రెడ్డి కష్టాలను జయించిన విద్యాదాతను... రాజకీయ రాళ్లు ఆపలేదు! సేవే లక్ష్యం... సమాజమే ధ్యేయం.. ముందుకు నరేందర్ రెడ్డి!

### నరేందర్ రెడ్డి పై దాడులు ఎందుకు

సామాన్య కుటుంబం నుంచి వచ్చి, కృష్టాలను అనుభవించి, విద్యారంగంలో వేలాది మందికి అవకాశాలు కల్పించిన వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే సమాజానికి ఉపయోగపడతాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాంటి వారిని ప్రోత్సహించాల్సింది పోయి కుట్రలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యా రంగంలో ఎన్నో సవాళ్లను అధిగమించి విజయాన్ని సాధించిన నరేందర్ రెడ్డి, రాజకీ యాల్లోనూ అలాంటి సవాళ్లను ఎదుర్కొని నిలబడతారనే నమ్మకం ఆయన అనుచరుల్లో వ్యక్తమవుతోంది. అప్పుడు విద్యా సంస్థలను దెబ్బతీయాలనే ప్రయత్నాలు విఫలమైనట్లే, ఇప్పుడు రాజకీయంగా భయపెట్టే ప్రయత్నాలు కూడా ఫలించనని వారు చెబుతున్నారు.

### భయపెట్టి వెనక్కి నెట్టే ప్రయత్నాలా..?

రాజకీయాల్లో కొనసాగితే మీ విద్యాసంస్థలపై రాళ్లు వేస్తాం. సమస్యలు సృష్టిస్తాం. వివాదాలు పెంచుతాం అనే తరహా కొందరి నుంచి వస్తున్నాయని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ఒత్తిడి తేవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు అభిప్రాయపడుతున్నారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. ప్రజల మద్దతు కోసం ప్రజల మధ్య పోటీ పడాలి. కానీ ఒక వ్యక్తి క దశాబ్దాల కష్టం, శ్రమతో నిర్మించుకున్న విద్యాసంస్థలను దెబ్బతీస్తామని హెచ్చరిస్తూ రాజకీయ లాభాలు పొందాలని చూడడం సరికాదని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

### నరేందర్ రెడ్డి సేవా సంకల్పాన్ని ఆపగలరా..?

విద్యను ఆయుధంగా తీసుకుని వేలాది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తిని విమర్శలతో ఆపడం సాధ్యం కాదని ఆయన మద్దతు దారులు అంటున్నారు. కష్టాలను చూసిన వారు. సమాజ అవసరాలను అర్థం చేసుకున్నకొత్త తరాన్ని ప్రతిష్టాత్మక వృత్తుల వైపు నడిపించడం వారు రాజకీయాల్లోకి వస్తే ప్రజాసేవకు మరింత ఉపయోగపడతారని అభిప్రాయపడుతున్నారు. విద్యారంగంలో విజయపథం నిర్మించిన నరేందర్ రెడ్డి రాజకీ యాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతున్న వేళ... ఆయన పడుతున్న రాజకీయ రాళ్లు చివరకు ఆయన సంకల్పాన్ని మరింత దృఢంగా మారుస్తాయా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పై కుట్ర

ఇటీవల కాలంలో సుడా చైర్మన్ గా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరు అధికంగా వినిపించడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ఎలాగైనా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని దెబ్బతీయాలని ఉద్దేశంతో కొందరిని ముఠాగా ఏర్పాటు చేసి ఆయనను వెంబడించి ఆయనపై రాజకీయంగా ఎదుర్కోలేక విద్యాసంస్థలపై ఫిర్యాదు చేయడం విద్యాసంస్థల పై తప్పుడుగా ప్రచారం చేయడం ఆయనను రాజకీయంగా ఎదిగనీయకుండా దెబ్బతీసేందుకు విద్యాసంస్థలను అడ్డుపెట్టుకొని కొందరి విద్యార్థి సంఘాల నాయకులను కొందరు రాజకీయ నాయకులు కొందరు ప్రత్యర్థులను ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పై విద్యాసంస్థలపై దాడులకు పురమాయిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ కాంగ్రెస్ పెద్దలు పూర్తిగా నరేందర్ రెడ్డి పై విశ్వాసం ఉంచి మంచి విద్యావేత్తగా తెలంగాణ మహారాష్ట్ర లో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్పొరేట్ విద్యను సామాన్యునికి అందుబాటులో ఉంచిన నరేందర్ రెడ్డి కి నామినేట్ పదవి ఖాయమని తెలుస్తుంది.





సాయి ప్రణీత్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు



సంకీర్త్ లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు



రుద్రరాజు కు జన్మదిన శుభాకాంక్షలు

# విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్



జనసైన్యం సిటి

రైతుల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ రైతు వేదిక లో విత్తన మేళా కార్యక్రమాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో పెద్ద ఎత్తున వారి ధాన్యం, మొక్కజొన్న దిగుబడి వచ్చిందని అన్నారు. అధికారుల సమన్వయంతో పనిచేసి రికార్డు స్థాయిలో ధాన్యం, మక్కలు కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. కొనుగోలు చేసిన నాలుగు ఐదు రోజుల లోపు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. వానాకాలం సీజన్ లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల విత్తనాలు మాత్రమే రైతులు సాగు చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. గొల్లపల్లి మండలం శ్రీరాములు పల్లి గ్రామంలో రూ. 70 లక్షలతో ప్రమాదకరం గా ఉన్న కరెంట్ వైర్లు తొలగించినట్లు మంత్రి వివరించారు. గ్రామంలో ఐకేపీ సెంటర్ తో పాటు గ్రౌండ్ ప్రతిపాదనలు వచ్చాయని గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లు సంఘ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ గతంలో పెద్ద ఎత్తున రైతులు యూరియా స్టాక్ చేసే వారిని కొత్తగా తీసుకువచ్చిన యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధిక మొత్తంలో యూరియా వాడటం వల్ల భూసారం తగ్గుతుందని అన్నారు. రోడ్డు రకాల ధాన్యానికి డిమాండ్ లేదని కలెక్టర్ తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేది నుంచి 31వ తేది వరకు రైతు వేదికల్లో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం ఏడు రకాల విత్తనాలు మాత్రమే సాగు చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యశాలలో సమస్యలు పరిష్కరించాలి

**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో స్థానిక రాంనగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఆయుష్ హెడ్‌క్వార్టర్) వైద్యశాలను డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వే సందర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, మందుల లభ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో వైద్యులు బయట మెడికల్ షాపుల నుండి కొనుగోలు చేయాలని సూచిస్తున్నారని, దీనివల్ల పేద, మధ్యతరగతి రోగులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు. ఆసుపత్రిలో సరైన ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో రోగులు పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆసుపత్రిలో కనీస వాష్‌రూమ్ సౌకర్యాలు కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరమని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. చిన్నపాటి వర్షానికే ఆసుపత్రి భవనం లోపలికి వర్షపు నీరు చేరడం వల్ల రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించాల్సిన వెల్నెస్ సెంటర్‌కు తాళాలు వేసి ఉండటం సరికాదని, వెంటనే వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, సరిపడా బెడ్లు, కుర్చీలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల రోగులకు మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యాలు తగినంతగా లేకపోవడం, రోగులకు వేచి ఉండేందుకు షెడ్లు లేకపోవడం, దివ్యాంగులకు అనుకూలమైన ర్యాంపులు, మరుగుదొడ్లు లేకపోవడం కూడా గమనించామని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలు, ల్యాబ్ సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో నెలకొన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్,రాజ్ కుమార్,కృష్ణ,కోశాధికారి,అరవింద్ జిల్లా నాయకులు లక్ష్మణ్,కౌశిక్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం



జనసైన్యం సిటి

ఇల్లంతకుంట మండలం మొత్తం ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలు బందు .ఈ సందర్భంగా అక్కెం నాగరాజు మాట్లాడుతూ ... 27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ఖాళీగా ఉన్న వీజూా, ఐజూా పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలి. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేయాలి. ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలి. ఈ కార్యక్రమం లో మంద వంశీ, పర్శరాములు, అజయ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు







# దౌత్య రంగంలో మహిళల ప్రాతినిధ్యం పెంచలేమా !

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

(24 జూన్ “అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం” సందర్భంగా)




ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం, ప్రతి ఏటా 24 జూన్ రోజు ప్రపంచ దేశాలు “అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ వూమెన్ ఇన్ డిప్లమసీ)” పాటించడం 2022 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దౌత్యం, అంతర్జాతీయ సంబంధాలు, దౌత్య రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దశగా చర్చలు జరపడం, భవిష్యత్తులో దౌత్య రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ సమాన అవకాశాలు కల్పించడం, విశ్వ శాంతి స్థాపనలో మహిళా మేధావుల నాయకత్వ పాత్రను ప్రశంసిస్తూ వారిని సన్మానించడానికి వేదికగా అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం అవకాశాన్ని ఇస్తున్నది. మహిళలు నిర్ణయాధికార స్థానాల్లో ఉండేలా, వారి గొంతు వినిపించేలా, వారి కృషికి విలువ ఉండేలా చూసే దశకు మనందరం సాధ్యమైనంతగా కృషి చేయాలని పిలుపునిస్తున్నది ఈ వేదిక. అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం-2026 ఇతివృత్తంగా “అందరి కోసం దౌత్యం (డిప్లమసీ ఫర్ ఆల్)” అనే అంశాన్ని తీసుకొని సమాజ వైవిధ్యాన్ని ప్రతిబింబించే సమానత్వ సాధన, శాంతి సహకారాలకు ప్రాధాన్యం ఇస్తూ సమ్మిళిత దౌత్యం కోసం పిలుపునిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో లింగ సమానత్వం, అసమానతల తగ్గింపు, శాంతి న్యాయ సంస్థలు, లక్ష్యాల సాధనకు భాగస్వామ్యం లాంటి అంశాలను అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం వేదికగా గుర్తు చేసుకోవాలి.

### దౌత్య రంగంలో లింగ సమానత్వ సాధన అసాధ్యమా !

ప్రపంచవ్యాప్తంగా దౌత్య రంగంలో మహిళల నాయకత్వ ప్రాతినిధ్యం గణనీయంగా తక్కువగా ఉండడం విచారకరం. క్యాబినెట్ మంత్రులు, విదేశీ వ్యవహారాలు, రక్షణ, భద్రత లాంటి మంత్రిత్వ శాఖల్లో లేదా ఉన్నత రాయబార అధికారుల స్థాయిలో మహిళలు నాలుగింట ఒక వంతు కన్న తక్కువగా 22.9 శాతం మాత్రమే ఉండడం ఓ చేదు నిజం అని తెలుసు కోవాలి. లింగ సమానత్వంలో కొంత పురోగతి సాధించినప్పటికీ, దౌత్య అంతర్జాతీయ స్థాయిల్లో మహిళల ప్రాతినిధ్యం పరిమితంగా ఉండడంతో ఆ రంగాల్లో మహిళామణులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు, పౌర సమాజం ముందుకు రావాలి. కేవలం 25 దేశాల్లో మాత్రమే మహిళా దేశాధినేత లేదా ప్రభుత్వాధినేతలు ఉన్నారు. 113 ప్రపంచ దేశాల్లో ఇప్పటి వరకు దేశాధినేతలు లేదా ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో మహిళలకు స్థానం దక్కలేదు. ఐరాస నియమించిన దౌత్య రంగంలో మహిళలు 21 శాతం వరకు మాత్రమే ఉండడం గమనించాలి. రాజకీయ రంగంలో ఆసక్తి చూపుతున్న మహిళలకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేధింపులు దినదినం పెరుగుతున్నాయి.

అంతర్జాతీయ దౌత్య రంగంలో మహిళల దినోత్సవం వేదికగా ఐరాస తీసుకునే చర్యలతో పాటు ఈ అంశంలో ప్రజా అవగాహన, కమ్యూనిటీ ఫోరమ్‌లు, శిక్షణ కార్యక్రమాలు, యూనివర్సిటీల్లో మహిళా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రాజకీయ నియామకాలు, దౌత్య కార్యాలయాల్లో లింగ సమానత్వ సాధనకు కృషి జరగాలి. దౌత్య రంగంలో రాణిస్తున్న మహిళలను సముచితంగా గౌరవిస్తూ, వారిని ప్రజా క్షేత్రంలో సన్మానించాలి. ప్రపంచ శాంతి, సమ్మిళిత ప్రపంచ పాలన, సమాన భాగస్వామ్య సాధన లాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి.

# రామడుగు సర్పంచ్, ఉపసర్పంచ్, 7గురు వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

జనసైన్యం సిటి





కరీంనగర్/చొప్పదండి: రామడుగు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ మోయిూజ్‌తో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ పెండోట రాజ్ కుమార్, ఏడుగురు వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ పట్టణంలోని తన నివాసంలో నేడు రాముడు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యాం - సర్పంచ్ మోయిూజ్

ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ మోయిూజ్, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులు మాట్లాడుతూ... “కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులతో పేదలకు సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి, గృహజ్యోతి లాంటి ఎన్నో సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమయ్యాం. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి నాయకత్వంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించి, వారితో కలిసి నడవాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది” అని పేర్కొన్నారు.

### గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం - ఎమ్మెల్యే సత్యం

కాంగ్రెస్ పార్టీలో చేరిన రామడుగు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, రామడుగు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ వార్డు సభ్యులు, ఎండి ఆరీఫ్, వెంకటేష్, సిరికొండ సాయి తేజ, వెంకటేష్, యాగం రవి, అనిల్ తో పాటు దాదాపు 50 మంది గ్రామస్థాయి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

## కొండగట్టులో ఈవో డ్రైవర్ 'క్యాష్' దందా..!



**జనసైన్యం సిటి**
కొండగట్టు అంజన్న ఆలయంలో ఈవో వ్యక్తిగత కారు డ్రైవర్ టికెట్ క్యాష్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రతిరోజూ నగదు లావాదేవీలు జరిగే కౌంటర్ వద్ద ప్రైవేట్ వ్యక్తికి బాధ్యతలు అప్పగించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కింది స్థాయి ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంపై అధికారులు విచారణ జరపాలని భక్తులు కోరుతున్నారు.

## లంబాడీలకు ద్రోహం చేసిన కాంగ్రెస్పార్టీకి యాత్ర చేసే హక్కు లేదు

### భూక్యా తిరుపతి నాయక్ బంజారా jac కన్వీనర్



**జనసైన్యం సిటి**
తెలంగాణ గడ్డపై యాత్రలు చేస్తూ వస్తున్న కాంగ్రెస్ నాయకులకు మా సూటి ప్రశ్న.. మా గోర్ లంబాడి/బంజారా జాతి, ఇక్కడి SC, ST సమాజం కోల్పోయిన 54 ఏళ్ల సామాజిక, రాజకీయ, విద్యా నష్టానికి మీ పార్టీ బాధ్యత వహిస్తుందా? చరిత్రలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆ పార్టీ అగ్రనేతలు ాజ, ా సమాజానికి చేసిన అన్యాయాలపై ఈ క్రింది చారిత్రక సత్యాలకు జవాబు చెప్పాలి:

1950 జనవరి 26 నుండి 1976 వరకు:

తెలంగాణ లంబాడీలకు హక్కుల నిరాకరణ!

1950 జనవరి 26న రాజ్యాంగం ద్వారా దేశవ్యాప్తంగా ాజ, ాలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని లంబాడీలను 1950 నుండే S Tలుగా గుర్తించారు. కానీ, తెలంగాణ (నాటి హైదరాబాద్ రాష్ట్రం) లో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి లంబాడీలను ా జాబితాలో చేర్చకుండా దశాబ్దాల పాటు తొక్కిపెట్టింది. చివరకు 1976 చట్టం (Scheduled Castes and Scheduled Tribes Orders Amendment Act, 1976) ద్వారా ఏరియా ఆంక్షలను తొలగించే వరకు (1977 నోటిఫికేషన్) తెలంగాణ లంబాడీలకు ST గుర్తింపే దక్కలేదు!

ి54 ఏళ్ల భారీ నష్టం - సమాధానం చెప్పాలి!

1932లో అంబేద్కర్ హక్కులు సాధిస్తే.. 1976-77 వరకు తెలంగాణ లంబాడీలకు పూర్తి న్యాయం జరగలేదు. ఈ 54 ఏళ్ల కాలంలో మా జాతి కోల్పోయిన ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు, డాక్టర్, ఇంజనీర్ సీట్లు, రాజకీయ పదవులు, వేలాది ప్రభుత్వ ఉద్యోగాల నష్టానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాలి!కాంగ్రెస్ యాత్రల నాయకులారా... లంబాడి తండాల్లో అడుగుపెట్టే ముందు, మా 54 ఏళ్ల అన్యాయానికి బంజారా సమాజానికి క్షమాపణ చెప్పండి. అంబేద్కర్ ఆశయాలను, SC, S Tల హక్కులను కాలరాసిన చరిత్ర మీది.

ఇకపై మోసపోవడానికి వీల్లేదు! మన హక్కుల రక్షణ కోసం మరో పోరాటాన్ని మ్రోగిద్దాం!కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చి మోసం చేసింది బంజారా ప్రజల రా ఈ యాత్ర ను అడుగడుగునా అడ్డుకోండి .

## అద్దెలో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

**జనసైన్యం సిటి**




కరీంనగర్ లో సరిపడ సంక్షేమ హాస్టళ్లు లేక పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంకమ్మ తోట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యల పైన మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పైన చర్చించారు. అందులో ప్రధాన సమస్యగా సంక్షేమ హాస్టల్ ల ఏర్పాటుపై పోరాటం చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్ మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లా విద్యా కేంద్రంగా మారుతున్న క్రమంలో. జిల్లాకి నలుమూలల నుంచి విద్యార్థులు అనేక సంఖ్యలో చదువుకోవడానికి వస్తున్నారు కానీ కరీంనగర్ లో విద్యార్థులకు సరిపడ వసతి గృహాలు లేక వెను తిరిగిపోవడం బాధాకరమని అన్నారు. కరీంనగర్ లో ఇప్పటికీ ఉన్న భవనాలు కూడా అద్దె భవనంలో నడుస్తున్నాయని. మరియు ఆ భవనాలలో వసతులు సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ లో కేంద్ర సహాయ మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా సంక్షేమ హాస్టలను సందర్శించకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యార్థుల పట్ల ఉన్నవివక్ష కనపడుతుంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కరీంనగర్లో నూతన సంక్షేమ హాస్టలను మరియు కాలేజ్ హాస్టల్ లను నిర్మించాలని కోరారు. అద్దె భవనంలో కొనసాగుతున్న భవనాలకు సొంత నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు ఆకాష్, భోగేష్, సందేశ్ ,సనిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో విత్తన మేళా ప్రారంభం

**జనసైన్యం సిటి**




కోహెడ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 23-06-2026 నుండి 30-06-2026 వరకు రైతు వేదికలలో ప్రత్యేక విత్తన మేళా (Seed Mela) నిర్వహించబడుతోంది. దీనిలో భాగంగా కొహెడ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి సతీష్ తో కలిసి A M C చైర్మన్ నిర్మల జయరాజ్ మరియు వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ప్రారంభించారు.ఈ విత్తన మేళాలో ప్రభుత్వం బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. అవి:K N M-1638 K N M-7715 RNR-15048 ఎమీ సోనాజై శ్రీరామ్ W G L-44 BPT-5204ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, విత్తన డీలర్లు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ సూచించిన సిఫార్సు చేసిన ఈ సన్న రకాల వరి విత్తనాలను సాగు చేసి ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని రైతులకు పిలుపునిచ్చారు.




# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



అమ్ములుకు జన్మదిన శుభాకాంక్షలు



అనిల్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు



స్వప్నకు జన్మదిన శుభాకాంక్షలు

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




రాష్ట్రంలోని అన్ని రంగాల అమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మరియు జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్. చేశారు. మంగళవారం బొమ్మకల్ సిమెంటు గోదాముల హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని సిమెంట్ గోదాంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా కంపెనీలు పెట్టే ఆంక్షలు వల్ల పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి ఇతర రాష్ట్రాల కార్మికులకు పని కల్పించడం వల్ల స్థానికంగా ఉన్నటువంటి హమాలి కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కంపెనీలు పెట్టే ఆంక్షలు అనుగుణంగా కార్మిక శాఖ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా వ్యవహరిస్తూ ఉండడం వల్లనే హమాలి కార్మికులు పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది.

కాబట్టి వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో సిమెంటు గోదాముల అమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులు ఆందోళన కార్యక్రమాలు భవిష్యత్తులో చేపడతామని విమర్శిస్తూ సెప్టెంబర్ 6,7,8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో సిమెంటు గోదాం హమాలి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్,సిమెంటు గోదాంల హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జంగ తిరుపతి యాదవ్,బాగోతం వీరయ్య పల్లేర్ల రాములు, నన్నవేని.శ్రీనివాసు, నన్నవేని కొమురయ్య, జక్కుల ఐలయ్య, ముత్యాల శ్రీనివాస్, ఉప్పారపు శ్రీనివాస్, దానవేని కొమురయ్య, శ్రీనివాస్ సిమెంటు గోదాం హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# కొడంగల్ లో జరిగే సీఎం కృతజ్ఞత సభకు బయలుదేరునున్న తెలంగాణ ఆనంద్.




కొడంగల్ లో జరిగే సీఎం కృతజ్ఞత సభకు.. బయలుదేరునున్న ఉద్యమకారుల. ఫోరం చైర్మన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ఆనంద్.

ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో గ్రామాలలో గతంలో ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరు కొడంగల్లో జరిగే సీఎం కృతజ్ఞత సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కరీంనగర్ జిల్లా మరియు తెలంగాణ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ తెలంగాణ ఆనంద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .డాక్టర్ సీమ సీనన్న నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి.. కుల సంఘాలు ప్రజా సంఘాలు కవులు కళాకారులు మేధావులు యువకులు వివిధ పార్టీలో ఉన్న ఉద్యమకారులు స్వచ్ఛంద సేవ సంస్థలు అనుబంధ సంఘాలు మహిళ సోదరీ సోదరీమణులు ఉద్యమ నాయకులు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉద్యమకారులు పట్టణ ప్రాంతంలో ఉన్న ఉద్యమకారులు పెద్ద ఎత్తున తల్లి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయన ఇచ్చిన హామీలలో భాగంగా.. ప్రతి విషయాన్ని తప్పకుండా పరిష్కారం చేసి దిశగా ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రులు.ముందుకు వెళుతున్న తరుణంలో.. ముఖ్యమంత్రి గారికి కొడంగల్లో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు.. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ సీనన్న చెప్పిన విషయాలు తెలిసింది..కనుక ఉద్యమకారులు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ ఆనంద్ అన్నారు .

ఈ కార్యక్రమంలో. ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు. బిందు. పట్టణ అధ్యక్షురాలు. సుజాత పట్టణ కార్యదర్శి గుడ్డి రేఖ. ఉపాధ్యక్షురాలు తుమ్మలపల్లి రేణుక ఉప్పరి శారద చంద్రగిరి ప్రణీత. దేవర మహేష్ రవి యాదవ్. గండిపల్లి సతీష్ మధుసూదన్ శ్రీధర్. కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్‌కు కేటాయించిన భూమిని బీసీ సంక్షేమ వసతిగృహాలకు కేటాయించాలి



**జనసైన్యం సిటి**

గతంలో బీసీ స్టడీ సర్కిల్ కు కేటాయించిన భూమిని బీసీ సంక్షేమ వసతిగృహాలకు కేటాయించాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారికి బీసీ సంఘాల పక్షాన విజ్ఞప్తి.

గతంలో సప్తగిరి కాలనీలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని బీసీ సంక్షేమ వసతి గృహాల పక్కాభవనాల నిర్మాణానికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారికి ఈరోజు బీసీ సంఘాల పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , దొగ్గలి శ్రీధర్, మాదాస్ సంజీవ్ , మియాపురం రవీంద్ర చారి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యొక్క భూమిని ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాలకు కేటాయించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని జిల్లా బీసీ సంక్షేమ అధికారి హామీ ఇచ్చినట్లు తెలియజేశారు గతంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి 10 గుంటల స్థలాన్ని సప్తగిరి కాలనీలో అప్పటి పార్లమెంటు సభ్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కేటాయించినారు అదేవిధంగా నిర్మాణానికి రెండు కోట్ల నిధులు కూడా కేటాయించినారు కానీ అనివార్య కారణాలవల్ల అక్కడ నిర్మాణం జరగలేదు ఉజ్వల పార్క్ సమీపంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం జరిగినది అప్పటినుండి ఈ స్థలం ఖాళీగా ఉన్నది నగరంలో 8 కి పైగా బీసీ సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాలలో ఉన్నవి దాదాపు ఒక్కో వసతి గృహంలో 200 మంది విద్యార్థులు ఉంటున్నారు ఇలా ప్రైవేట్ భవనాలలో అరకురా వసతులతో ఉంటున్నారు ఈ యొక్క భూమిని ప్రభుత్వ పక్కాభవనాలకు కేటాయించితే భవనిర్మానాలు జరిగితే విద్యార్థులకు అనేక సౌకర్యాలు ఉంటాయి. దీని దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క స్థలాన్ని కేటాయించాలని బీసీ సంఘాల పక్షాన కోరడం జరిగింది.



విశ్వేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



సుమన్ కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు

# చేజారుతున్న అమెరికా సామ్రాజ్యవాద గుత్తాధిపత్యం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

1898లో స్పానిష్-అమెరికన్ యుద్ధంతో ప్రారంభమైన అమెరికా ప్రపంచ విస్తరణ ప్రయాణం 21వ శతాబ్దం మూడవ దశకానికి చేరుకునే సరికి కొత్త మలుపు తిరుగుతోంది. గత 125 సంవత్సరాల్లో అమెరికా ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక, సైనిక, రాజకీయ శక్తిగా ఎదిగింది. కానీ ఈ ఎదుగుదల కేవలం స్వేచ్ఛా మార్కెట్, ప్రజాస్వామ్యం, సాంకేతిక అభివృద్ధి ఫలితమేనా? లేక యుద్ధాలు, రాజకీయ జోక్యాలు, ఆర్థిక ఒత్తిళ్లు, రహస్య కార్యకలాపాల సమ్మేళనమా? అనే ప్రశ్న చరిత్రకారులు, రాజకీయ విశ్లేషకుల మధ్య ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉంది.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసే నాటికి యూరప్ ఆర్థికంగా కుప్పకూలిపోయింది. ఈ పరిస్థితిని అవకాశంగా మలచుకున్న అమెరికా 1944 బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కేంద్రబిందువుగా మారింది. డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా నిలబెట్టి, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల ద్వారా ప్రపంచ ఆర్థిక విధానాలపై ప్రభావం సాధించింది. తరువాత సౌదీ అరేబియాతో పెట్రోడాలర్ వ్యవస్థ ఏర్పడటం డాలర్‌కు మరింత బలం చేకూర్చింది. దశాబ్దాలపాటు అమెరికా తన కరెన్సీ ముద్రించి ప్రపంచానికి అప్పుగా ఇవ్వగలిగే ప్రత్యేక స్థితిని అనుభవించింది.

అమెరికా ఆధిపత్యానికి రెండో స్తంభం సైనిక శక్తి. ప్రపంచవ్యాప్తంగా వందలాది సైనిక స్థావరాలు, అణ్వాయుధ సామర్థ్యం, నౌకాదళ ఆధిపత్యం అమెరికాను అపూర్వమైన సైనిక శక్తిగా నిలబెట్టాయి. 2024 నాటికి అమెరికా రక్షణ వ్యయం సుమారు 900 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఈ ఆధిపత్యానికి సూచిక. ప్రపంచ సైనిక వ్యయంలో దాదాపు 40 శాతం వాటా ఒక్క అమెరికాదే కావడం గమనార్హం.

అయితే ఈ శక్తి వినియోగం వివాదాలకు అతీతం కాదు. ఇరాన్‌లో 1953లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మొహమ్మద్ మొసద్దేఖ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడం, గ్వాటెమాలా, కాంగో, చిలీ వంటి దేశాల్లో జరిగిన రాజకీయ పరిణామాల్లో అమెరికా పాత్రపై అనేక పత్రాలు వెలుగులోకి వచ్చాయి. శీతల యుద్ధ కాలంలో కమ్యూనిజాన్ని అడ్డుకోవడమే లక్ష్యమని అమెరికా వాదించినా, ఫలితంగా అనేక ప్రాంతాల్లో నియంతృత్వ ప్రభుత్వాలు, అంతర్యుద్ధాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయని విమర్శకులు పేర్కొంటారు. వియత్నాం యుద్ధం అమెరికా శక్తి పరిమితులను ప్రపంచానికి తెలియజేసింది. లక్షలాది ప్రాణనష్టం, రసాయన ఆయుధాల వినియోగం, భారీ ఆర్థిక వ్యయం అమెరికా విదేశాంగ విధానంపై ప్రశ్నలు లేవనెత్తాయి. ఆ తరువాత ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధాలు కూడా అదే ధోరణిని కొనసాగించాయి. ముఖ్యంగా 2003లో ఇరాక్‌పై "భారీ విధ్వంసక ఆయుధాలు" ఉన్నాయనే కారణంతో చేసిన దాడి తరువాత ఆ ఆరోపణలు అసత్యమని తేలడం అమెరికా విశ్వసనీయతకు దెబ్బతీసింది. ఇరాక్‌లో లక్షలాది మరణాలు, ప్రాంతీయ అస్థిరత, ఐసిస్ వంటి తీవ్రవాద సంస్థల ఎదుగుదలకు ఆ యుద్ధం పరోక్షంగా కారణమైందనే అభిప్రాయం విస్తృతంగా ఉంది.

ఆఫ్ఘనిస్తాన్‌లో ఇరవై సంవత్సరాల యుద్ధం కూడా అమెరికా శక్తి పరిమితులను బయటపెట్టింది. ట్రిలియన్ల డాలర్ల వ్యయం, లక్షలాది ప్రాణనష్టం తరువాత తాలిబాన్లు మళ్లీ అధికారంలోకి రావడం ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అత్యాధునిక సైన్యం ఉన్నా రాజకీయ స్థిరత్వాన్ని బలవంతంగా స్థాపించలేమని ఈ అనుభవం చూపించింది.



అమెరికా ఆధిపత్యం కేవలం యుద్ధాల ద్వారా మాత్రమే కాదు. ఆర్థిక ఆంక్షలు కూడా దాని ప్రధాన ఆయుధంగా మారాయి. క్యూబా, ఇరాన్, వెనిజులా, ఉత్తర కొరియా వంటి దేశాలపై విధించిన ఆంక్షలు ప్రభుత్వాల కంటే సామాన్య ప్రజలనే ఎక్కువగా ప్రభావితం చేశాయని ఐక్యరాజ్యసమితి సహా అనేక సంస్థలు పేర్కొన్నాయి. డాలర్ ఆధారిత అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థ ఈ ఆంక్షలకు మరింత బలం ఇచ్చింది.

21వ శతాబ్దంలో మరో కొత్త రంగం అమెరికా ఆధిపత్యానికి వేదిక అయింది - సాంకేతికత. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా, ఆపిల్ వంటి సంస్థలు ప్రపంచ డిజిటల్ మౌలిక వసతులపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. స్నోడెన్ వెల్లడించిన పత్రాలు ప్రపంచవ్యాప్తంగా నిఘా వ్యవస్థలపై చర్చను ప్రారంభించాయి. దీంతో "డిజిటల్ సామ్రాజ్యవాదం" అనే పదం రాజకీయ చర్చల్లో స్థానం సంపాదించింది.

అయితే నేటి పరిస్థితి 1990ల ఏకధ్రువ ప్రపంచంతో పోలిస్తే భిన్నంగా ఉంది. ఒకప్పుడు అమెరికా ప్రత్యర్థులుగా కనిపించిన దేశాలు ఇప్పుడు ప్రత్యామ్నాయ శక్తి కేంద్రాలుగా ఎదుగుతున్నాయి. చైనా ప్రపంచ తయారీ కేంద్రంగా మారడమే కాకుండా, బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు ద్వారా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో తన ఆర్థిక ప్రభావాన్ని విస్తరించింది. కొనుగోలు శక్తి సమానత్వం ప్రమాణాల ప్రకారం చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే అమెరికాను అధిగమించిందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి.

రష్యా ఉక్రెయిన్ యుద్ధం అనంతరం పాశ్చాత్య ఆంక్షలను ఎదుర్కొన్నప్పటికీ, ఇంధన వనరులు, అణ్వాయుధ సామర్థ్యం, అధునాతన క్షిపణి సాంకేతికతలో ప్రపంచ ప్రధాన శక్తిగానే కొనసాగుతోంది. ఇరాన్ కూడా పశ్చిమాసియాలో అమెరికా వ్యూహాలకు గట్టి సవాలు విసురుతోంది. గాజా, లెబనాన్, యెమెన్ పరిణామాలు ఇరాన్ ప్రాంతీయ ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఇదే సమయంలో అమెరికా ఆధిపత్యానికి ప్రధాన పునాది అయిన డాలర్ కూడా సవాళ్లను ఎదుర్కొంటోంది. బ్రిక్స్ దేశాలు తమ మధ్య వాణిజ్యంలో స్థానిక కరెన్సీల వినియోగాన్ని పెంచుతున్నాయి. చైనా యువాన్, రష్యా రూబుల్, భారత రూపాయి ఆధారిత లావాదేవీలు క్రమంగా పెరుగుతున్నాయి. అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి అనేక దేశాలు ప్రత్యామ్నాయ చెల్లింపు వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నాయి. ప్రపంచ విదేశీ మారక నిల్వల్లో డాలర్ వాటా గత రెండు దశాబ్దాలుగా క్రమంగా తగ్గుతోంది. డాలర్ ఇప్పటికీ ప్రపంచంలో ప్రధాన కరెన్సీగానే ఉన్నప్పటికీ, దాని నిర్బంధించలేని ఆధిపత్యం క్రమంగా బలహీనపడుతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా "అమెరికా ఫస్ట్" విధానాన్ని మరింత దూకుడుగా అమలు చేస్తోంది. చైనాపై టారిఫ్‌లు, మిత్రదేశాలపై కూడా వాణిజ్య ఒత్తిళ్లు, బహుపాక్షిక ఒప్పందాల పట్ల అనుమానం వంటి విధానాలు అమెరికా సంప్రదాయ విదేశాంగ వ్యూహంలో మార్పులను సూచిస్తున్నాయి. అదే సమయంలో అమెరికా అంతర్గతంగా పెరుగుతున్న ప్రభుత్వ రుణభారం, రాజకీయ ధ్రువీకరణ, సామాజిక అసమానతలు, పారిశ్రామిక సంక్షోభం వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది.

అందువల్ల నేడు ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. అమెరికా ఇంకా ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన శక్తిగానే ఉన్నప్పటికీ, చైనా ఆర్థిక బలం, రష్యా సైనిక సామర్థ్యం, ఇరాన్ ప్రాంతీయ ప్రభావం, బ్రిక్స్ దేశాల ఎదుగుదల, డాలర్ ఆధిపత్యంపై పెరుగుతున్న ప్రశ్నలు ప్రపంచాన్ని బహుళ ధ్రువ వ్యవస్థ వైపు నడిపిస్తున్నాయి. 20వ శతాబ్దం "అమెరికన్ శతాబ్దం"గా గుర్తింపు పొందితే, 21వ శతాబ్దం మిగిలిన భాగం ప్రపంచ శక్తుల మధ్య కొత్త సమతుల్యత కోసం జరిగే పోటీకి వేదిక కావచ్చు. అమెరికా ఆధిపత్యం పూర్తిగా ముగుస్తుందా, లేక కొత్త రూపంలో పునర్నిర్మితమవుతుందా అన్నది భవిష్యత్తు చరిత్ర నిర్ణయించాల్సి ఉంది.

## రేపాకలిపాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షుడిగా తోట గుణవర్ధన్




**జనసైన్యం సిటి**
ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పాల ఉత్పత్తి సంఘం భవనంలో సోమవారం రోజున కార్యవర్గ సమావేశం లో సంస్థ అధ్యక్షుడిగా తోట గుణవర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగ ఎన్నికైన అధ్యక్షుడు తోట గుణవర్ధన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుతూ సంస్థ అభివృద్ధికీ కృషి చేస్తానని పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు నా ఎన్నికకు సహకరించి న డైరెక్టర్లకు పాల ఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్...రోండ్ల రాంలింగరెడ్డి .. ఎల్లారెడ్డి..పత్యం రాజు.. పోతుగంటి శ్రీనివాస్..శ్రీనివాస్ రెడ్డి...కనుకయ్య.. తో పాటు పాల ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**జనసైన్యం సిటి**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ...భారతదేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప జాతీయవాది, విద్యావేత్త, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానాన్ని దేశ ప్రజలందరూ స్మరించుకోవాలని తెలియజేశారు. స్వతంత్ర భారత రాజకీయాలకు సైద్ధాంతిక దిశను చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. " ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండరాదు" అనే ఆయన సిద్ధాంతం భారత ఐక్యతకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దృఢ సంకల్పంతో జమ్మూ-కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయం. దేశ సమగ్రత, జాతీయ ఏకత్వం మరియు భారత మాత గౌరవం కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం.1953 జూన్ 23న దేశ సమైక్యత కోసం పోరాడుతూ ఆయన చేసిన పరమ త్యాగం భారత జాతి ఎప్పటికీ మరువలేనిది. ఆయన ఆశయాలు, దేశభక్తి, సేవా తత్వం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన దివస్ సందర్భంగా వారికి శతకోటి వందనాలు. వారి త్యాగం, సేవలు ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పండుగ లక్ష్మణ్, కూనవేణి బాలరాజ్, దూది సుధీర్ మండల మండల ప్రధాన కార్యదర్శులు పినికాసి అనిల్ , కరికే నవీన్ మండల కోశాధికారి పిల్లి గోపాల్ కార్యదర్శులు లంకోజు చంద్రం మండల కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి కమలాకర్ రావు కూనవేణి పరుశరాం సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్ అమ్ముల అశోక్ నాయకులు కునవేణి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై గ్రామీణ తపాల ఉద్యోగుల నిరసన




**జనసైన్యం సిటి**
తమ డిమాండ్ల సాధన కోసం ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఎఐజిడిఎస్ యు) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హెడ్ పోస్టాఫీసు ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ తపాల ఉద్యోగులను 8వ వేతన సంఘం పరిధిలో చేర్చాలని,రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా గ్రామీణ తపాల ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని సుప్రీం కోర్టు నిర్దేశించిన సూత్రాల ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇవేకాక సీజీహెచ్ఎస్, ఈఎస్ఐ లేదా సమానమైన ఆరోగ్య భద్రతా సౌకర్యాలను గ్రామీణ తపాల ఉద్యోగులకు విస్తరించాలని, అలాగే +తీఫ్‌బత్‌ఎ ాఖ్‌ 1972 ప్రకారం గ్రాట్యూటీ మంజూరు చేయాలని కోరారు. అనవసరమైన, సాధ్యం కాని వ్యాపార లక్ష్యాల పేరుతో ఉద్యోగులపై ఒత్తిడి తేవడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐజిడిఎస్ యు డివిజన్ సెక్రటరీ సుధాకర్, కోశాధికారి సుగుణాకర్, ఉపాధ్యక్షుడు ఏల్లన్న, సర్కిల్ ఆఫీస్ బేరర్ లచ్చన్న, గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం




కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఒలింపిక్ టార్చిని (జ్యోతిని) వెలిగించి, ఒలింపిక్ డే విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఒలింపిక్ ఐదు రంగుల రింగులను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన ఒలింపిక్ క్రీడల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందడుగు వేస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని తెలిపారు. నీరజ్ చోప్రా, పీవీ సింధూ, భజరంగ్ పూనియా, మనుబాకర్ లాంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. మానేరు విద్యాసంస్థలు విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, వారిని



జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్‌లు సరితారెడ్డి, రాజు చాకో, పీఈటీలు సిలివేరి మహేందర్, తిరుపతి, స్వామి, అఖిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం



**జనసైన్యం సిటి**
శిశు మందిర్ పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. సుమన్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి ఆయన వివరించారు. నేటి సమాజంలో వివిధ రూపాల్లో మత్తు పదార్థాలు ఎలా అందుబాటులోకి వస్తున్నాయో, వాటి పట్ల యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. తమ పరిసరాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు తెలిసినప్పుడు పోలీసులకు ఎలా సమాచారం అందించాలో విద్యార్థులకు సూచించారు.
ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ, చిన్న కూల్‌డ్రింక్స్, జంక్‌ఫుడ్ వంటి అలవాట్లతో ప్రారంభమయ్యే అనారోగ్యకర జీవనశైలి క్రమంగా మత్తు పదార్థాల వైపు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. ప్యాకేజ్డ్ ఫుడ్, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మంచి స్నేహాలు, సానుకూల ఆలోచనల ద్వారా డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను జీవితానికి దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరితో "ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు అలవాటు పడబోమని, వాటి బారిన పడకుండా తమను తాము కాపాడుకుంటామని" ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, డాక్టర్ నాళ్ల సత్యవిద్యాసాగర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,పులల శ్యామ్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, ఆచార్య బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణికుంట రైతు వేదికలో విత్తన మేళా




తిమ్మాపూర్ మండలం రేణికుంట రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుండి 30 తేది వరకు రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది .ఈ మేళాలో రైతులకు నాణ్యమైన సన్న రకాల వరి విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఎ.పి (DAP) అందుబాటులో ఉంచడంతో పాటు వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు రైతులకు సన్న రకాల వరి విత్తనాల ప్రత్యేకతలు, అధిక దిగుబడికి అనుసరించాల్సిన సాగు విధానాలు, అలాగే నానో యూరియా మరియు నానో ణూ్రా వినియోగం వల్ల ఎరువుల సామర్థ్యం పెరగడం, ఖర్చులు తగ్గడం, పంటల దిగుబడి మెరుగుపడడం వంటి అంశాలను అధికారులు వివరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడు రైతులు ఈలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఎలుక అంజనేయులు, మానకొండూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, వ్యవసాయ అధికారి సురేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్వేత, ఆత్మ (ATMA) అధికారి అర్చన,మరియు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తెవాలి



**జనసైన్యం సిటి**

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తెవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025-26 పదవ తరగతి పూర్తి చేసి మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ విధ్యర్డులను,చదువు చెప్పిన ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రతి ఒక్కరు గోల్ పెట్టు కోని చదివి ఉన్నత చదువులు చదివిన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి , అశోక్, వనిత, రాజేంద్రప్రసాద్, సుమతి, ఉదయశ్రీ ,స్వామి ,భూలక్ష్మి విధ్యర్డులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హ్యాండ్ బాల్ దినోత్సవం 2026 వేడుకలు




వరల్డ్ హ్యాండ్బాల్ డే సందర్భంగా స్థానిక కరీంనగర్ అంబేత్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కరీంనగర్ జిల్లా యూవజన క్రీడాల శాఖ అధికారి వాళ్ళు శ్రీనివాస్ గౌడ్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వరరావు , బసర వేణి లక్ష్మణ్ ,ట్రెజరర్ నమిలకొండ ప్రభాకర్ , సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, EC మెంబర్లు దాసరి మల్లేశం , సంపూర్ణ ,హ్యాండ్ బాల్ కోచ్ మూల వెంకటేష్, pet లు అమర్,రాజు, శివాజీ, సాయి రమేష్ DAS స్టాఫ్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం



**జనసైన్యం సిటి**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అక్షరాలా నెరవేరుస్తోందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు ముందు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు ఆయన చేసిన కృషిని, త్యాగాలను ప్రవీణ్ రావు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ దిశగా మోదీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించామని తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన మార్గంలోనే దేశాభివృద్ధి జరుగుతోందన్నారు. దేశ ప్రజలందరూ ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, దేశంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రవీణ్ రావు జోస్యం చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతితో నిండిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తిరస్కరిస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సామాన్యులకు అందుతున్న తీరును చూసి , ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన ను చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తిపోతున్నాయన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు, త్యాగం మరువలేనిది




భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు, త్యాగం మరువలేనివని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ వేడుకను నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా శామ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగాగంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం" ఉండాలనే లక్ష్యంతో అహర్నిశలు పోరాడిన గొప్ప దేశభక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ సమగ్రతను కాపాడటంలో శ్యామా ప్రసాద్ చేసిన పోరాటం, ప్రాణత్యాగం భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ సమగ్రత కోసం, జమ్మూ కాశ్మీర్‌లో ప్రత్యేక రాజ్యాంగం ఉండకూడదని (ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేంగే) పోరాటం చేస్తూ 1953 జూన్ 23న ఆయన కస్టడీలో ప్రాణాలు అర్పించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను , ఆశయాలను మోడీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఆ దిశలోనే ఆర్టికల్ 370 రద్దు చేసి మోడీ ప్రభుత్వం డాక్టర్ శ్యామ ప్రసాద్ కు ఘనమైన నివాళులు అర్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటిరాజు కార్యక్రమ జిల్లా కో కన్వీనర్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు పట్టణ కన్వీనర్స్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టిప్రభాకర్ తూముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్ తిప్పభతిని రాజు యాళ్ల సంజీవరెడ్డి బోరగాల సారయ్య కొయ్యడ శ్రీనివాస్ పడారి కొమురయ్య కొలిపాక వెంకటేష్ గుర్రం సంతోష్ మొలుగూరి నగేష్ మంచికట్ల మురళి కొలుగూరి అనిల్ పడారి సుమన్ ఎర్ర శ్రీధర్ బోడిగే రాధ మోటపోతుల రాకేష్ యాట రాజేష్ నీలం రవీందర్ ఐత సందీప్ క్యాస వెంకటేష్ కొడిమ్యాల పవన్ వోడ్నాల విజయ్ అనంతుల విక్రమ్ పర్థం విజయ్ వీరయ్య గంధం సంతోష్ తూర్పాటి అరవింద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ లో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125 వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు



**జనసైన్యం సిటి**

భారతీయ జనతా పార్టీ మానకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో భారత జాతీయవాది, విద్యావేత్త, దేశభక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 125వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు భారతదేశ సమగ్రత, ఏకత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. భారతీయ జనసంఘ్ స్థాపకులలో ఒకరైన ఆయన దేశంలో ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానమంత్రి ఉండాలనే సిద్ధాంతంతో కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు. "ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానమంత్రులు ఉండరాదు" అనే నినాదంతో దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని, దేశభక్తి, జాతీయ సమైక్యత కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్, మియపురం లక్ష్మణచారి,సోన్నకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, బాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులాపురం అశ్విన్ తేజ,కొల శ్రీనివాస్ తాడూరి కిరణ్ రెడ్డి, నందగిరి బలరాం, ఆరెపల్లి సునంద్, శమంతుల నరేందర్, సాయి,బీజేపీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

# పెద్దమ్మ బోనాల ఉత్సవాలకు పూర్తి వసతులు




హస్నాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి బోనాల జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. జూలై 5, 2026 (ఆదివారం) సాయంత్రం 6:00 గంటలకు ఈ జాతర ప్రారంభం కానుందని ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారిని ఆలయ కమిటీ అధ్యక్షులు కుంభం మల్లయ్య నేతృత్వంలోని బృందం ఆహ్వానించారు. అలాగే జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు (వాటర్ ట్యాంకర్), విద్యుత్ దీపాలు (లైట్లు, సీరియల్ బల్బులు), పారిశుద్ధ్య నిర్వహణ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి సహకరించాలని నగరపాలక సంస్థను వారు ఒక వినతిపత్రం ద్వారా కోరారు.
లి ఈ విజ్ఞప్తిపై యాదగిరి సునీల్ రావు గారు సానుకూలంగా స్పందించారు. బోనాల పండుగను ఘనంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తుల దాహార్తిని తీర్చేందుకు సురక్షితమైన త్రాగునీటి ఏర్పాటు. ఎండ, వానల బారి నుండి భక్తులకు రక్షణ కల్పించేందుకు ఆలయ పరిసరాల్లో టెంట్లు వేయడం,రాత్రి సమయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాల ఏర్పాటు,జాతర జరిగే రోజుల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా సౌకర్యాలను తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి దేవాలయం అధ్యక్షులు కుంభం మల్లయ్య,ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి,ఉపాధ్యక్షులు జడిగాల రాజయ్య,కోశాధికారి గంది.శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు ఇట్టవేణి భద్రయ్య,బీమరి నాగరాజు,కుంభం అనీల్ కుమార్,ఇట్టవేణి కిరణ్,కుంభం చిరంజీవి,నిమ్మల సురేష్ పాల్గొన్నారు..




## డా. శ్యామాప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**జనసైన్యం సిటి**

"ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా" అనే సమున్నత లక్ష్యంతో కాశ్మీర్ సమగ్రత కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రాతఃస్మరణీయులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ (వర్ధంతి) సందర్భంగా కరీంనగర్ నగరంలో ఘన నివాళులు అర్పించారు. నగరంలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన చేసిన సేవలను మరియు త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు . ఈ కార్యక్రమంలో యాదగిరి సునీల్ రావు గారితో పాటు పలువురు బీజేపీ నాయకులు ఆంజనేయులు, అనిల్,బాలు,మహేందర్,తిరుపతి,మల్లయ్య,రాజయ్య,రోహిత్,సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్



**కొడిమ్యాల జన సైన్యం న్యూస్**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంను హైకోర్టు జస్టిస్ పుల్లా కార్తీక్ దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో స్వాగతం పలికి, స్వామివారి దర్శనానికి తీసుకువెళ్లారు.అనంతరం ఆయన శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దర్శనం అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను జస్టిస్ పుల్లా కార్తీక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వితంతువులకు గౌరవ మర్యాదలు, సమన్యాయం, ఆర్థిక భద్రత కల్పించాలి




భర్త అకాల మరణ విషాదంలో మానసిక క్షోభను అనుభవిస్తున్న వితంతువులకు కనీస మానవ హక్కులు కల్పించడంలో పౌర సమాజం విఫలం అవుతున్న తరుణంలో ఆ అభాగ్య ఒంటరి మహిళలకు గౌరవ మర్యాదలు, సమ న్యాయం, ఆర్థిక భద్రతలను అందించడం ప్రభుత్వాల, పౌర సమాజ బాధ్యత అని ప్రముఖ కవి, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్ సఖీ కేంద్రం, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ వైధవ్యం పొందిన మహిళల పట్ల సమాజం పలు రకాలైన అపోహలు, మూఢనమ్మకాలతో వారిని మానసిక క్షోభకు, నిరాదరణకు గురిచేస్తున్నామని గుర్తు చేశారు. శుభ కార్యాలు, వేషధారణ, ప్రజాదరణ లాంటి అంశాల్లో విధవరాళ్లకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని, డిజిటల్ యుగంలో కూడా ఇలాంటి వివక్ష కొనసాగుతోందని విచారం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో గౌరవ అతిథిగా హాజరైన సఖీ కేంద్ర బాధ్యులు దామెర లక్ష్మి మాట్లాడుతూ స్త్రీలు, వితంతువులు,బాలికలు పలు రకాలైన సమస్యల సంక్షోభంలో బతుకులు ఈడుస్తూన్నారని, ఆ వర్గాల వారికి లింగ సమానత్వ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వితంతువులు సఖీ కేంద్రం కేసు వర్కర్ రేగోతు పద్మ, జెండర్ స్పెషలిస్ట్ చిట్టంపల్లి శైలజ, సఖీ కేంద్రం సెక్యూరిటీ గడ్డం సుప్రజలను నిర్వాహకులు సన్మానించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా పద్మ, శైలజ, సుప్రజలు తమ చేదు అనుభవాలను పంచుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ మిట్టెపల్లి మహేందర్, కార్యదర్శి జి చంద్రశేఖర్, ఎన్నికైన కార్యదర్శి ఎన్ వేణుగోపాల్, క్లబ్ సభ్యులు లయన్ కె సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్లు సఖీ కేంద్రం పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు.

## జ్యువెలరీ షాపు దోపిడీ దొంగలను పట్టుకున్న పోలీసు కమిషనర్ కు ఎంఐఎం నేతల సన్మానం




కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షోరూంలో మే 3న జరిగిన సంచలన సాయుధ దోపిడీ కేసులో ముఖ్య నిందితుడితో పాటు, కరుడుగట్టిన మరో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి కీలకమైన ఆధారాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను, పోలీసు కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, పూల బోకేను అందించి, షాలువా తో సన్మానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ..?ఈకేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, దేశంలో వివిధ రాష్ట్రాల లో పెద్ద పెద్ద దోపిడీలు చేసి, పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న కరుడుగట్టిన నిందితులను, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, మెరుగైన నెట్వర్క్ తో చాకచక్యంగా పట్టుకొని, విమర్శకుల నోర్లు మూయించి, తెలంగాణ పోలీసు బెటర్ పోలీసు అనేట్లు, కరీంనగర్ పేరును దేశం గర్వించే స్థాయిలో, వన్నె తెచ్చిన పోలీసు కమిషనర్ గౌష్ ఆలం సేవలు ప్రశంసనీయమని అభినందించారు. నేరస్థులకు పాలిట సింహస్వప్నంలా మారి, నేర రహిత సమాజం కోసం అహర్నిశలు కృషి చేస్తూ, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావడం, ఇలాంటి నిజాయితీ గల మంచి అధికారి కరీంనగర్ లో సేవలను అందించడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కో కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్లు ఆరిఫ్ అహ్మద్, అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, లింగంపల్లి శ్రీను, కంటేస్టేడ్ కార్పొరేటర్లు సురేశ్, వాజిద్ అలీఖాన్, అబ్దుల్ గఫ్ఫార్, అబ్దుల్లా ఆసిమ్, నాయకులు ఫసియుద్దీన్ ఖాలీద్, ఎంఏ సలీం, ఖమరొద్దీన్ షబ్బీర్, అబ్దుల్లా ఖాన్, మేరాజ్, ఇలియాజ్, అల్మాస్ హంజ, యునూస్ తదితరులు పాల్గొన్నారు.

# సానుభూతి వద్దు సమాన గౌరవం ముద్దు

భర్త మరణిస్తే భార్య నుదుట
ఉన్న బొట్టు పోతేనేమి
ఆమె గుండెల్లో ఆశలు
చచ్చిపోవు కదా?
చేతికున్న గాజులు
పగిలిపోతే నేమి
మనుషులపై మమకారం
చెరిగిపోదుకదా?
భర్తను కోల్పోవడం
ఆమె తప్పు కాదు
లోకం ఆమెను పాపాత్మురాలిగా
చూడడం అన్యాయం
కట్టుకున్న వాడు
కానరాని లోకాలకు పోతే
కన్నవారే ఆమెను దూరం
పెట్టడం ధర్మమా?
పండుగ వస్తె చాలు
ఆమెను గదిలో దాచేస్తారు
శుభకార్యం జరిగితే
ఆమె నీడను పడనీయరు
నలుగురిలోకి వస్తే
అపశఖనం అంటూ నిందిస్తారు
సమాజం కళ్ళు ఆమెను
నిలువునా ధహించేస్తాయి
రంగు రంగుల
హైటెక్ యుగంలో (ఏ ఐ యుగంలో)
ఆమెకు తెల్లని చీర శిక్షా?
నవ్వడం కూడా నేరంగా
భావించే సమాజ
వాతావరణం ఉంది
ఆమె కన్నీళ్లు ఎవరికి
శాపాలు కావు సమాజ
చూపులే అమెకు నిత్య గాయాలు
ఆమె కూడా ఒక అమ్మే కదా
ఒక కూతురే కదా
మనలాగే రక్త మాంసం
ఉన్న మనిషే కదా
మనసు ఉన్న మనిషే కదా
ఆమె నవ్వులో ఎందుకంత వివక్ష
ఆమె ఒంటరి తనానికి
ఎందుకీ సామాజిక శిక్ష
చదువుకుంది ఆమె
సంపాదించగలదు ఆమె
ఈ దేశాన్ని మార్చే శక్తి
కూడా ఉంది ఆమెకు
కానిమూఢ నమ్మకాల కట్టుబాట్ల
మధ్య ఆమె బతుకు ఒక
ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది
ఇకనైనా మారుద్దాం
మన సంకుచిత ఆలోచనలను తెంచుకుందాం
ఆ పాత కాలపు మూఢ
సంకెళ్ల నుండి విముక్తి కల్పిద్దాం

ఆమె జీవితంలో మళ్లీ
రంగులను నింపుదాం
కొత్త ఆశలతో ఆమెను
ముందుకు నడిపిద్దాం
ఆమెకు స్వేచ్ఛ వుంది
స్వేచ్ఛగాబతికే హక్కుఉంది
ఆమెకు కావాలి
సమాజంలో సమాన గౌరవం
ఆమెను కూడా మనలో
ఒకరిగా ఆదరిద్దాం
మానవత్వంతో
కొత్తలోకాన్ని నిర్మిద్దాం
సమాజంవితంతువులకు
సామాజిక గౌరవంన్యాయం
విద్య ఆర్థిక భద్రత కల్పించాలి
వితంతువుల ఆర్థిక
స్వావలంబనకు సామాజిక
మద్దతునిచ్చి దేశాభివృద్ధిలో
భాగస్వాములను చేద్దాం
ఆమె నుదుట ధైర్యమనే
బొట్టుపెట్టిముందుకు సాగేలా ప్రోత్సాహిద్దాం
వితంతువు అనేది ఒక శాపం కాదు
అది కేవలం ఒక పరిస్థితి మాత్రమే
బొట్టు గాజులు రంగు చీరలు
మనిషిజీవితాన్ని శాసించే లేవు
సాంప్రదాయాల పేరుతో ఒక
మహిళను మానసికంగా
చంపడం అమానుషం
సమాజం మారాలి ప్రతి
మహిళ ఆత్మ గౌరవంతో
బతికే సమానహక్కును
అందించాలి
మార్పు మన ఇంటి
నుంచే మొదలు కావాలి



నేదునూరి కనకయ్య

# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు రైతులకు కార్మికులకు తీవ్ర నష్టం.




**జనసైన్యం సిటి**

కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై జిల్లా సదస్సు సిఐటియు నాయకులు సిహెచ్ భద్రయ్య అధ్యక్షతన ముకుందలాల్ మిశ్రా భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ... దేశ రైతులకు, కార్మికులకు తీవ్రంగా నష్టం చేయనున్న స్వేచ్ఛావాణిజ ఒప్పందాలకు వ్యతిరేకంగా, గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే విబి గ్రామ్ జి ని రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కనీస వేతనాల షెడ్యూల్ జీవో 6 ను సవరించి కనీస వేతనం నెలకు రూ. 26000 ఇవ్వాలని, మూడవ డిస్కం ను రద్దు చేయాలని నెలరోజులపాటు జిల్లాలో క్షేత్ర స్థాయిలో సభలు, సమావేశాలు, కార్నర్ మీటింగ్ల ద్వారా ప్రజలను చైతన్య పరిచే క్యాంపెయిన్ చేపట్టనున్నామని తెలిపారు. భారత్ అమెరికా యూరోపియన్ యూనియన్ బ్రిటన్ స్విజర్లాండ్ వంటి దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వలన తెలంగాణ, కరీంనగర్ జిల్లా రైతులకు కార్మికులకు తీవ్ర నష్టం జరగనున్నదని అన్నారు. విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతుల వలన పత్తి, మొక్కజొన్న, పాల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. విత్తన చట్టం వలన బహుళజాతి విత్తన, వ్యవసాయ సంస్థల ఆధిపత్యం పెరుగుతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి అన్నారు. తెలంగాణలో మూడవ డిస్కం (DISCOM) ఏర్పాటు వలన వ్యవసాయ ఉచిత విద్యుత్ ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పుడున్న రెండు డిస్కములను ప్రైవేటుకరించే కుట్రలో భాగంగానే మూడవ డిస్కం ను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ సర్వీసుల ట్రాన్స్ఫార్మర్ల వద్ద మీటర్లు పెట్టనున్నారని అన్నారు. క్రాస్ సబ్సిడీ ఎత్తివేయడం ద్వారా సామాన్య, మధ్య తరగతి విద్యుత్ వినియోగదారులపై స్థిర ఛార్జీలు, ఇతర సర్చార్జీలు పెరుగుతాయని అన్నారు.నాలుగు లేబర్ బోర్డ్స్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూల్స్ తయారు చేయకుండా వ్యతిరేకించాలని అన్నారు. విబి గ్రామ్ జి పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు భరించాలనడం రాష్ట్రాలపై పెను భారం. గ్రామీణ ఉపాధిని తీవ్రంగా దెబ్బతీస్తుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో సిహెచ్ భద్రయ్య, గట్టు సతీష్, ఏ మల్లారెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, ఎస్ రమేష్, సిహెచ్ చంద్రారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పై మైనారిటీలు ఆందోళన ,అపోహలను వీడండి.

**జనసైన్యం సిటి**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియపై మైనారిటీ వర్గాల్లో ఉన్న అపోహలను వీడాలని బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జన సంగ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ముజీబ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకే దేశం ఒకే రాజ్యాంగాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం ఈనెల 25 నుండి ప్రారంభం కాబోతున్న ఎస్ ఐ ఆర్ విషయంలో మైనార్టీ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు ఒత్తిడికి గురికావద్దన్నారు.ఈ విషయంలో అనవసరమైన భయాందోళనలకు లోనుకావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.అక్రమ ఓట్ల తొలగింపు ప్రక్రియ లో ముఖ్యంగా పరాయి దేశాల నుంచి వచ్చి, అక్రమంగా భారత దేశంలో ఓటు హక్కు పొందిన వారిని గుర్తించి, అటువంటి అక్రమ ఓట్లను తొలగించే అవకాశం మాత్రమే ఈ ప్రక్రియలో ఉందని ఆయన వివరించారు. దీనివల్ల భారతీయ పౌరులైన వారికి ఎటువంటి ఇబ్బంది కలగదన్నారు.

ఎస్ ఐ ఆర్ అనేది ప్రతి 20 ఏళ్లకు ఒకసారి దేశవ్యాప్తంగా జరిగే సాధారణ ప్రక్రియ అని, దీనిని కేవలం పరిపాలనా పరమైన చర్యగా చూడాలని ఆయన సూచించారు. ఇది రాజకీయ కోణంలో చేసేది కాదని ఆయన స్పష్టం చేశారు.



దేశ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ఉంచేందుకు, అర్హులైన వారికే ఓటు హక్కు ఉండేలా చూడటానికి ఈ రివిజన్ చేపడుతున్నట్లు తెలిపారు. ఇది ఏ ఒక్క వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్నది కాదని, కేవలం నిబంధనల మేరకు అక్రమ ఓట్లను తొలగించి, జాబితాను సరిచేసే ప్రక్రియ మాత్రమేనన్నారు. వదంతులను నమ్మవద్దని, వాస్తవాలను గ్రహించాలని ఆయన మైనారిటీ సోదరులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతీ విద్యార్థి డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలి

**జనసైన్యం సిటి**




యువతను పట్టి పీడిస్తున్న గంజాయి మహమ్మారిని సమిష్టిగా తరిమి కొట్టాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాధ్యతా యుతంగా భాగస్వామ్యం కావాలని ప్రకృతి ఐ ఆర్ సి ఎ రిహాబిలిటేషన్ & డి-అడిక్షన్ సెంటర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రముఖ సైకాలజిస్ట్, ఆంటీ అడిక్షన్ మేనేజ్ మెంట్ నిపుణులు నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు.ఈరోజు స్థానిక చింతకుంట లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నషా ముక్తి భారత్ అభియాన్ జిల్లా సభ్యులు పెండ్యాల కేశవ రెడ్డి, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కుతాడి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు..ప్రపంచంలోనే ఎక్కువ శాతం ఉన్న మన దేశ యువత పై మత్తు మాదక ద్రవ్యాల ప్రభావం విపరీతంగా పడుతుందని నిర్లక్ష్యం చేస్తే ఇది భవిష్యత్ లో చాలా ప్రమాదకర స్థాయి చేరుకునే అవకాశం ఉందని తెలిపారు..క్రమశిక్షణ అలవర్చుకొని విద్యార్థులు సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కేశవ రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు..ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ప్రతినిధులు స్వప్న, మల్లేశం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# కొండగట్టు అంజన్నను దర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




కొడిమ్యాల జనసైన్యం న్యూస్.

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భేతాలుని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందన్నారు.వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటు కొండగట్టు ఆలయాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలని అంజన్నను ప్రార్థించినట్లు చెప్పారు.ప్రముఖ దేవాలయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.